# WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు వర్తమాన వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

## వరంగల్

ఆదివారం 22 సెప్టెంబర్ 2024

పేజీలు :8

హన్మకొండ-భూపాలపల్లి-ములుగు-మహబూబాబాద్-జనగాం


ప్రజా గ్రంథాలయంలో

# పదేళ్ల పండుగ

- ముల్కనూరు లైబ్రరీ ఆధ్వర్యంలో నేడు దశాబ్ది ఉత్సవాలు
- పూర్వ విద్యార్థుల ఆలోచనతో రూపుదిద్దుకున్న గ్రంథాలయం
- దాతల సహకారంతో దినదిన ప్రవర్ధమానంగా ఎదిగిన పుస్తక భాండాగారం
- కథల పోటీలు-2023 విజేతలకు బహుమతుల ప్రదానం
- హాజరుకానున్న మంత్రి పొన్నం ప్రభాకర్




**హనుమకొండ**

గ్రంథాలయాలు విజ్ఞాన సర్వస్వాలు. జ్ఞానాన్ని పంచే పుస్తక భాండాగారాలు. మేధావులను తయారు చేసే నిలయాలు. ఒకప్పుడు ఇవి ఒక వెలుగు వెలిగినా, సాంకేతిక వ్యవస్థ అభివృద్ధితో కనుమరుగయ్యాయి. ఇలాంటి తరుణంలో హనుమకొండ జిల్లాలోని మారుమూల ప్రాంతమైన భీమదేవరపల్లి మండలం ముల్కనూరు మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఓ అద్భుత గ్రంథాలయం రూపుదిద్దుకున్నది. ఆ గ్రామ పూర్వ విద్యార్థులు కొందరు కలిసి 2014లో ప్రజాగ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. కొందరి ఆలోచనతో మొదలైన ఈ గ్రంథాలయం దినదిన ప్రవర్ధమానంగా ఎదిగి ఇప్పుడు ముల్కనూరు ప్రజాగ్రంథాలయంగా ప్రసిద్ధికెక్కింది. నేడు దశాబ్ది ఉత్సవాలకు సిద్ధమైంది. ముల్కనూరు ప్రజా గ్రంథాలయం- ఏటా జాతీయస్థాయిలో నిర్వహిస్తున్న కథల పోటీలతో ఈ గ్రంథాలయం రాష్ట్రంలోనే ప్రాధాన్యతను సంతరించుకున్నది. హనుమకొండ జిల్లాలోని ముల్కనూరు గ్రామానికి చెందిన అనేకమంది విద్యార్థులు విద్యాభ్యాసం కోసం నిత్యం హనుమకొండ వంటి పట్టణాలకు వెళ్తుంటారు. అయితే, ఇతర సమయాల్లో ఇక్కడి విద్యార్థులు చదువుకునేందుకు పుస్తకాలు కానీ, ఇతర సదుపాయాలు కానీ అందుబాటులో ఉండేవి కాదు. చెప్పేవారు కూడా ఎవరూ లేకపోవడంతో పోటీ పరీక్షల్లో వెనుకబడేవారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ గ్రామంలో ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన 1982-83 పదో తరగతి -మిగతా2లో



# కార్యకర్తల కోసం జైలుకైనా పోతా..

- అక్రమ అరెస్టులపై భగ్గుమన్న ఎర్రబెల్లి దయాకర్‌రావు
- బీఆర్ఎస్ నాయకులకు బాసటగా నిలిచిన మాజీ మంత్రి
- దేవరుప్పుల చౌరస్తా నుంచి శ్రేణులతో కలిసి భారీ ర్యాలీ
- వరంగల్ సీపీ హామీతో ఆందోళన విరమణ
- అసలు దోషులను అరెస్ట్ చేయాలని డిమాండ్
- 27వరకు సమస్య పరిష్కరించాలని గడువు
- లేకపోతే వేలాది మందితో ధర్నా చేస్తామని స్పష్టం

-2లో

# ప్రజా గ్రంథాలయంలో పదేళ్ల పండుగ

-మొదటి పేజీ తరువాయి

విద్యార్థులు సరికొత్తగా ఆలోచించారు. వీరంతా ఒకసారి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. అందరిలా దావతులు చేసుకొని వెళ్లకుండా, చిరకాలం గుర్తుండేలా గ్రామానికి ఏదైనా మంచి చేయాలని తీర్మానించారు. ముందుగా స్పందన చారిటబుల్ ట్రస్టును ఏర్పాటు చేశారు. మొదట గ్రామంలో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. తర్వాత అందరూ ఆలోచించి మంచి గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తే విద్యార్థులందరికీ ఉపయోగపడుతుందని భావించి ముల్కనూరు ప్రజాగ్రంథాలయం పేరిట లైబ్రరీని ఏర్పాటు చేశారు. ఇందులో ప్రస్తుత సీఎంవో ఓఎస్డీ వేముల శ్రీనివాసులు ప్రధానపాత్ర పోషించారు. 2014లో ముల్కనూరు ప్రజాగ్రంథాలయం ఏర్పాటుకు శ్రీకారం చుట్టిన కమిటీ సభ్యులకు పలువురు ప్రజాప్రతినిధులు విరివిగా సహకారాన్ని అందించారు. ముందుగా అప్పటి కరీంనగర్ జిల్లా కలెక్టర్ నీతూకుమారి ప్రసాద్ ఆదేశాలతో గ్రామం నడిబొడ్డున ప్రధాన రహదారి పక్కనే 8 గుంటల భూమిని కేటాయించారు. ఆ తర్వాత అప్పటి రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతారావు రూ.10లక్షలు, అప్పటి ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ రూ.10లక్షలు, అప్పటి ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు రూ. 5లక్షలు వారి నిధులనుంచి కేటాయించగా, స్పందన చారిటబుల్ ట్రస్టు, ముల్కనూరు గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ సభ్యులు కలిసి మరో రూ. 10లక్షలు సమకూర్చారు. మంచి భవనాన్ని నిర్మించారు. దీనికి తోడు వేముల శ్రీనివాసులుతోపాటు ఇతరులు తమకున్న పరిచయాలతో పోటీ పరీక్షల కోసం అనేక రకాల పుస్తకాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ క్రమంలో రాష్ట్రంలోనే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న గ్రంథాలయాల్లో తొలిసారి ముల్కనూరు ప్రజాగ్రంథాలయాన్ని డిజిటలైజేషన్‌గా మార్చారు.

# కార్యకర్తల కోసం జైలుకైనా పోతా..

**దేవరుప్పుల :** బీఆర్ఎస్ నాయకులకు బాసటగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నిలిచారు. అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆందోళనకు దిగారు. పాలకుర్తి నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన శ్రేణులతో కలిసి భారీ ర్యాలీగా పోలీసు స్టేషన్‌కు బయలుదేరారు. న్యాయం జరిగేంత వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ క్రమంలో సోమవారం వరకు సమస్యను పరిష్కరిస్తానని వరంగల్ సీపీ హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించారు. వివరాల్లోకి వెళితే.. జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలోని దేవరుప్పుల మండలం చినమడూరులోని ధృవ వెంచర్ వ్యవహారంలో ఇద్దరు రియ ల్ ఎస్టేట్ వ్యాపారుల మధ్య గొడవ చోటుచేసుకుంది. ఇం దులో కాంగ్రెస్ నాయకులు జోక్యం చేసుకొని ప్రత్యర్థులను బెదిరించి కిడ్నాప్‌నకు పాల్పడ్డారు. దీనిని ఎత్తిచూపిన బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ నా యకుల ఒత్తిడి మేరకు పో లీసులు చినమడూరుకు చెం దిన మాజీ సర్పంచ్ వంగ ప ద్మ కుమారుడు అర్జున్, ఎంపీటీసీ గొడుగు సుజాత భర్త మల్లికార్జున్‌పై శ నివారం అక్రమ కేసులు నమోదు చేసి జైలుకు పంపారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నేతృత్వంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలిరావడంతో దేవరుప్పుల చౌరస్తా నుంచి పోలీస్ స్టేషన్‌కు ర్యాలీగా బ యలుదేరారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని ఎర్రబెల్లి స్పష్టం చేశారు. ఈ క్రమంలో వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య ర్యాలీ వద్దకు చేరుకొని ఎర్రబెల్లికి నచ్చజె ప్పే ప్రయత్నం చేయడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారిని కి డ్నాప్ చేసిన కాంగ్రెస్ నాయకులను వదిలి తమ వారిని ఎలా అరెస్ట్ చేస్తారని ఆయనను నిలదీశారు. అన్ని ఆధారాలను తాము ఇప్పటికే పోలీసులకు సమర్పించామని, బాధితుడిని చంపుతామని బెదిరించడంతో పోలీస్‌స్టేషన్‌కు రావడం లేదన్నారు. కాగా కిడ్నాప్‌కు గురైన బాధితుడు ఇప్పటికే పోలీసులకు పోస్టు ద్వారా ఫిర్యాదు పంపాడని, దానిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ఎర్రబెల్లి ప్రశ్నించారు. న్యాయం చేస్తామని జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ హామీ ఇవ్వాలని డిమాండ్ చేయడంతో ఆయన ఎర్రబెల్లితో ఫోన్‌లో మాట్లాడారు. తాను సోమవారం వరకు కేసు నమోదు చేస్తానని హామీ ఇవ్వడంతో ర్యాలీని నిలిపివేసి, రోడ్డు పక్కన ఓ ఇం ట్లో బీఆర్ఎస్ శ్రేణులతో కూర్చున్నారు. అదే సమయంలో ఎర్రబెల్లికి వరంగల్ సీపీ అంబర్ కిషోర్‌ఝా ఫోన్ చేసి తాను సోమవారం వరకు సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో కిడ్నాప్‌నకు గురైన బాధితుడికి న్యాయం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ ఇచ్చిన పిటిషన్‌ను పార్టీ శ్రేణులతో కలిసి ఎస్సై సృజన్‌కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ నేతృత్వంలో పాలకుర్తి, కొడకండ్ల, జఫర్‌ఘడ్, లింగాలఘనపురం, రఘునాథలపల్లి ఎస్సైల ఆధ్వర్యంలో భారీగా పోలీసులను మోహరించారు.

**అరెస్ట్ చేయకపోతే భారీ ధర్నా**

పాలకుర్తిలో పోలీసులు అధికార పక్షాన ఉంటూ ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారని మా జీ మంత్రి ఎర్రబెల్లి అన్నా రు. కాంగ్రెస్ నాయకులు పాండురంగం అనే వ్యక్తిని కి డ్నాప్ చేసి రెండు రోజులు ఓ ఇంట్లో నిర్బంధించి దేవరుప్పుల తహసీల్ కార్యాలయంలో అతనిచేత బలవంతంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు. బాధితుడు స్థానిక బీఆర్ఎస్ నాయకులను ఆశ్రయించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చిందని, దీనిని రెండు రోజులుగా మీడియా సమక్షంలో తమ నాయకులు ప్రశ్నిస్తుండడంతో అధికార పార్టీ నాయకులు కావాలని చినమడూరుకు చెందిన ఇద్దరిపై శనివారం అక్రమ కేసులు నమోదు చేసి జైలుకు పంపారన్నారు. సీపీ సోమవారం వరకు సమస్యను పరిష్కరిస్తానని, నిందితులపై కేసు నమోదు చేస్తానని హామీ ఇచ్చారని, అలా జరగని పక్షంలో ఈనెల 27న మాజీ మంత్రి హరీశ్‌రావుతో కలిసి వేలాది మంది బీఆర్ఎస్ శ్రేణులు రోడ్డెక్కే పరిస్థితి ఉంటుందని దయాకర్‌రావు హెచ్చరించారు. అధికారం ఉందని బీఆర్ఎస్ నాయకుల జోలికి వస్తే ఊరుకునేది లేదని, కార్యకర్తల కోసం అవసరమైతే జైలుకు పోతానని దయాకర్‌రావు స్పష్టం చేశారు.

## ఆదివాసీల ఆరోగ్య కష్టాలు అంతా కాదు

**రవాణా సౌకర్యాలు కరువు ఆర్థిక ఇబ్బందులు**

**మృతి చెందినా హాస్పటల్ నుండి ఇంటికి చేరడం గగనమే**

**ఇల్లందు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలం మర్కోడు గ్రామపంచాయతీ పరిధిలోని అడవి రామవరం గ్రామం. గ్రామానికి చెందిన మడకం ఉంగయ్య అనారోగ్యంతో ఉండడంతో భార్య బైక్ పై ఆళ్ల పెల్లి తీసుకొని వచ్చిన ది. అక్కడినుండి కొత్తగూడెం వైద్యశాలకు అంబులెన్స్ ద్వారా తీసుకెళ్లారు, అక్కడ పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉంది వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కి రిఫర్ చేశారు. చత్తీస్గఢ్ నుండి వలస వచ్చి అడవి రామవరం లో జీవిస్తున్న కుటుంబానికి తెలుగు మాట్లాడడం రాకపోవడం వరంగల్ పరిసరాలు తెలియకపోవడంతో ఉంగయ్య భార్య దిక్కుతో చని స్థితిలో ఉండి ఏడుస్తుండడంతో స్థానిక వ్యక్తి గమనించి విషయం తెలుసుకున్నాడు. వరంగల్ వెళ్లను ఇంటికి తీసుకెళ్తాను అనడంతో ఆ వ్యక్తి ఆటో మాట్లాడి అడవి రామవరం తీసుకెళ్తున్నారు, మార్గమధ్యంలోని అటవీ ప్రాంతంలో ఉంగయ్య మృతి చెందాడు. ఆటో వ్యక్తి అడవి రామవరం తీసుకెళ్లా నని మర్కోడు గ్రామంలో దించి వెళ్ళాడు. దిక్కు తోచని స్థితిలో మర్కోడు గ్రామంలోని గ్రామపంచాయతీ ముందు సిమెంటు గద్దెపై పడుకోబెట్టి ఏడుస్తుండడంతో స్థానికులు గమనించి పోలీసులకి సమాచారం అందించారు. స్పందించిన స్థానిక ఎస్సై గ్రామపంచాయతీ ట్రాక్టర్లు ద్వారా అడవి రామవరం చేర్చారు. గిరిజన ప్రాంతాలు వైద్య సదుపాయాలు రవాణా మార్గాలు లేక ఆర్థిక ఇబ్బందుల వల్ల ఎంతోమంది తమ విలువైన ప్రాణాలను పోగొట్టు కుంటున్నారు

## యమ ధర్మరాజుకి పూజలు

**ధర్మపురి :** నవ నరసింహ క్షేత్రాలలో ఒకటైన జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి అనుబంధ దేవాలయం శ్రీ యమధర్మరాజు ఆలయంలో భరణి నక్షత్రం సందర్భంగా స్వామివారికి రుద్రాభిషేకం, మన్యసూక్తం,ఆయుష్యసూక్తంతో అభిషేకం , ఆయుష్య హోమం హారతి మంత్రపుష్పం ఇత్యాది ప్రత్యేక పూజలు

## స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో పాల్గొని చెత్తను ఎత్తిన జిల్లా కలెక్టర్

**భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో లక్ష్మీదేవి పల్లి మండలం రామచంద్ర ఆర్ట్స్‌&సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్వచ్ఛతా హి సేవ 2024 కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ క్రీడాకారులు, ఎన్సీసి, ఎన్ ఎస్ ఎస్ వాళ్ళతో కలిసి మెగా శ్రమదానం నిర్వహించారు. చెత్తను తొలగించి పరిశు భ్రతపై అవగాహన కల్పించారు. చెత్తను సేకరించడానికి సంచులు ఎలా వాడాలో తెలిపారు. క్రీడాకారులు, విద్యార్థులు శ్రమదానం కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని బాధ్యతలు పెంచుకోవాలని తెలిపారు. తడి చెత్త పొడి చెత్తను వేరు చేయడం పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. రానున్న రోజుల్లో జిల్లాలో ప్రతి క్రీడలో క్రీడాకారులు రాణించాలని అన్నారు.

## సాగర్ ఎడమకాలువకు నీళ్లు విడుదల చేయాలని ధర్నా

**అధికారుల నిర్లక్ష్యం.. ఎండుతున్న పంటలు**

**ఖమ్మం :** అధికారుల నిర్లక్ష్యం కారణంగా నాగార్జున సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలోని పంటలు ఎండి పోతున్నాయని, వెంటనే సాగునీళ్లు విడుదల చేయాలని సిపిఎం,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ విషయమై రైతు సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా నేలకొండపల్లి ఎన్ఎస్పీ డివిజన్ కార్యాలయం ఎదుట నాయకులు ధర్నా చేశారు. సిపిఎం పార్టీ కార్యాలయం నుంచి ఎన్ఎస్పి కార్యాలయం వరకు ప్రదర్శనగా వచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 20 రోజుల క్రితం సాగర్ కాలువకు గండి పడితే అధికారులు నిర్లక్ష్యంతో ఇంకా గండి పూడ్చలేదన్నారు.దీంతో పాలేరు నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఉన్న లక్షల ఎకరాల పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు.

## పిడుగు పాటుకు పూరీ గుడిసె దగ్ధం

**శాయంపేట సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి:**



మండలంలోని కాట్రపల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం కురిసిన వర్షానికి ఒంటేరు రాజయ్య పూరి గుడిసె పై పిడుగు పడింది. అందులో ఉన్న సామాగ్రి కాలిపోయింది. అకస్మాత్తుగా పిడుగు పడడంతో ఒక్కసారిగా ఆ కుటుంబం చుట్టుప్రక్కల కుటుంబాలు భయబ్రాంతులకు గురయ్యారు. ఏం జరిగిందో తెలియని స్థితిలో ఆ క్షణంలో ఒక్కరి బిక్కిరి అయ్యారు. వారికి ఆ పిడుగు పాటు కు శరీరం ఒక్కసారిగా వేడెక్కినట్లు అయిందని బాధితులు తెలిపారు. ప్రాణ నష్టం జరగకపోయినప్పటికీ సామాగ్రి కాలిపోవడం వల్ల కొంత నష్టం వాటిల్లింది. అధికారులు స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సహాయం అందించాలని బాధితులు వేడుకున్నారు.

## స్వరాష్ట్రం కోసం పరితపించిన తెలంగాణ వాది కొండా లక్ష్మణ్ బాపూజీ

**-కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి**



**శాయంపేట సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి:**

రాష్ట్ర సాధన కోసం అనునిత్యం పరితపించిన తెలంగాణ వాది కొండా లక్ష్మణ్ బాపూజీ అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శనివారం ఆయన వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనునిత్యం పాటుపడిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని తొలి దశ తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ కోసం తన మంత్రి పదవిని త్యజించిన గొప్ప త్యాగశీలి అని జీవితకాలం తెలంగాణ సాధన కోసం పరితపించిన మహానుభా వుడు గత పాలకులు స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత ఆయనను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీకి ఆయన పేరు పెట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చిందం రవి ప్రపంచ రెడ్డి బాసని రవి రాజు కట్టయ్య మార్కండేయ వాల్పదాస్ రాము తదితరులు పాల్గొన్నారు.

## కల్వల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు..

**కేసముద్రం, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):**

మండలంలోని కల్వల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గంట సంజీవరెడ్డికి కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి రావడం పట్ల ఆయన స్వగ్రామం కలవలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాణాసంచాలు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గండి శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెరుమాండ్ల ఎల్లా గౌడ్, కొంతం శ్రీనివాస్, కోడేటి దినేష్, గంట బాలకృష్ణారెడ్డి, గంట రామ్మోహన్ రెడ్డి, చింతలూరు రాజయ్య, గంట శ్రీనివాస్ , మోడెం వెంకటేశ్వర్లు ,పెదగాని రవి, బొడ్డు బిక్షం, బొగ్గుల యాదాద్రి, భూక్య రామచంద్రు నాయక్, కొమ్మాల దేవేందర్ రెడ్డి, దయ్యాల యాకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డీసీవోకు ఫిర్యాదు చేసిన తొగర్ చెన్నారెడ్డి

**-పిఏసీఎస్ సీఈఓ రవి పి విచారణ చేపట్టాలి**

**నర్సంపేట : ప్రజాజ్యోతి :**




వరంగల్ జిల్లాలోని చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ పై సమగ్ర విచారణ చేయాలని జల్లి కి చెందినతొగర్ చెన్నారెడ్డి,సంఘం సభ్యులు శనివారం వరంగల్ డీసివో కు ఫిర్యాదు చేశారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక సహకార సంఘం కార్యాలయ ఆవరణలో 67వ వార్షిక మహాసభ సమావేశము నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన సంఘ సభ్యులలో నాల్గవ వంతులో 3వ వంతు మంది సభ్యులు 01-04-2023 నుండి 31-03-2024 వరకు ఆడిట్ కాబడిన జమ, చెల్లింపులు వ్యాపార, ఆదాయ వ్యయ, ఆస్థి బాధ్యతల పట్టికలు పరిశీలించి ఇందులో భారీ ఎత్తున అవకతవకలు ఉన్నాయని, కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని, దానిని ఆమోదించకుండా పూర్తి స్థాయిలో విచారణ చేసి బాధ్యులైన సంఘ సిఇఓ చిట్టె రవి పై చర్యలు తీసుకోవాలని అభిప్రాయ పడ్డారు. అదే విధంగా 2023-2024 ఆడిట్ రిపోర్ట్ పైనా అభ్యంతరాలను, అనుమానాలను వ్యక్తపరిచినారు. ఈ సమావేశానికి కో ఆపరేటివ్ ఆఫీసర్ కూడా హాజరు అయ్యారని,ఇట్టి అవకతవకపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన కోరారు.

# తి.తి.దే శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీ నెయ్యి ఘటనను సీబీఐ చే విచారణకు జరిపించాలి.

**కేసముద్రం, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):**




తిరుమల శ్రీవారి పుణ్యక్షేత్రం లో లడ్డు వివాదం పై సీబీఐ చే విచారణ జరిపించాలని భారతీయ జనతా పార్టీ కేసముద్రం మండల ప్రధాన కార్యదర్శి గాంతి వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం పత్రిక ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత పవిత్రమైన తిరుమల తిరుపతి పుణ్య క్షేత్రము లో లడ్డు నాణ్యత మరియు అందులో జంతువుల క్రొవ్వును వాడినట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో నిజా నిజాలు బయటికి రావాలంటే సమగ్ర విచారణ అవసరం అని అన్నారు. ఇలాంటి ఘటనలు జరగడానికి ముఖ్య కారణం అన్యమతస్తులను ఉద్యోగులుగా నియమించడమేనని ఈ చర్యలను మొదటి నుండి భారతీయ జనతా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని అన్నారు .అయినా గత ప్రభుత్వానికి చలనం లేకుండా వ్యవహరించాయని అన్నారు. ఈయొక్క కల్తీ నెయ్యినీ వాడడం అనేది తిరుమల పవిత్రతను దెబ్బ తీయడమేనని హిందూ సనాతన ధర్మాన్ని అవహేళన చేయడమేనని అన్నారు అంతే కాకుండా యావత్ ఈ దేశంలోని హిందువుల మనోభావాలను కించపరచడమేనని అన్నారు ఈ ఘటనకు బాధ్యులైన ప్రతీ ఒక్కరినీ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడే అన్య మతస్తులను ఆమడ దూరంలో ఉంచాలని అన్నారు లేనియెడల బీజేపీ ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

## తెలంగాణ ఉద్యమకారులకే సముద్రం మండల కమిటీ ఎన్నిక

**కేసముద్రం, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి ):**



కేసముద్రం మండలంలోని తెలంగాణ ఉద్యమకారులు శనివారం ఆత్మీయ సమావేశం నిర్వహించుకోవడం జరిగింది. ముందుగా మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళి అర్పించడం జరిగింది. అనంతరం మండల కేంద్రంలోని హరిహర గార్డెన్స్ లో సమావేశం నిర్వహించి కేసముద్రం మండల ఉద్యమకారుల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీ అధ్యక్షులుగా చాగంటి కిషన్, కార్య నిర్వాహక అధ్యక్షులుగా మాంకాల కట్టమల్లు, ప్రధాన కార్యదర్శిగా షేక్ ఖాదర్, కోశాధికారిగా దామెరకొండ ప్రవీణ్ కుమార్ లను ఎన్నుకోవడం జరిగింది. మరియు గౌరవ సలహాదారులుగా గుగులోతు దస్రు నాయక్, కన్న యాకయ్య, ఎడ్ల అశోక్ రెడ్డి, గుంజపొడుగు కొమ్మన్న, మోడం రవీందర్ గౌడ్, దార్ల రామ్మూర్తి, భట్టు శ్రీను, గంజి శ్రీనివాస్ రెడ్డి, ఎన్.అశోక్ స్టాలిన్ లను ఎన్నకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా కొలిపాక వెంకన్న, పింగిలి శ్రీనివాస్, గంధసిరి సోమన్న, మోడెం వెంకటేశ్వర్లు, మంద భాస్కర్, చిన్నాల కట్టయ్య, కార్యదర్శులుగా దండు శ్రీనివాస్, చందా గోపి, నీలం యాకయ్య, శివారపు శ్రీధర్, తరాల సంపత్, కూన భద్రాద్రి, సభ్యులుగా వేల్పుల రేవంత్, బాలు మోహన్, గాండ్ల మలేంద్రం, నాయిని స్వామి, వేం నరసింహారెడ్డి, సోమారపు వెంకటయ్య, తుంపిల్ల వెంకన్న, వాంకుడోత్ సూర్య, జనిగల పరమేశ్వర్, కర్పూరపు మురళి, లింగాల పిచ్చయ్య, పోలు వెంకన్న, ఇమామ్ అలీ, వెంకట్ ఖన్నా లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు చాగంటి కిషన్ గారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని,తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులందరినీ ప్రభుత్వం తరపున స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించి సత్కరించాలి. తెలంగాణ ఉద్యమంలో అమరులైన ఉద్యమకారుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించి, 10 లక్షల పరిహారం అందించి ఆదుకోని,ప్రభుత్వం ద్వారా గుర్తించిన ఉద్యమకారులకు మండల కేంద్రంలో 250 చదరపు గజాల నివాస స్థలము కేటాయించి, డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేసి,నెలకు 25 వేల రూపాయలు పింఛన్ అందించాలి. అర్హత గల ఉద్యమకారులకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి. ఉద్యమకారులందరికీ ప్రభుత్వ ధ్రువీకరణ పత్రం మరియు గుర్తింపు కార్డులు అందించాలని కోరారు.

# స్పందించండి.. సత్ఫలితాలు తెస్తాం..






- విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి
- మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పి .నవీన్

**కేసముద్రం ,సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):**
మీరు స్పందించండి, మీ పిల్లల విద్యావిషయల్లో మమ్మల్ని ప్రశ్నించండని,పాఠశాల సమస్యల పరిష్కారంలో పాలుపంచుకోండి, మేము మంచి ఫలితాలు తెస్తాం అని కల్వల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పి. నవీన్ విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు.విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం శనివారం పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పి .నవీన్ మాట్లాడుతూ.. విద్యార్థులతల్లిదండ్రులుగా మీరు స్పందించాలి, ప్రశ్నించాలి అప్పుడే మంచి ఫలితాలు వస్తాయన్నారు. తమ పిల్లల చదువు, ఉపాధ్యాయుల బోధనా విధానం, తదితర వివరాలకోసం విధిగా వారానికోసారైనా పాఠశాలను సందర్శించాలని తల్లితండ్రులను కోరారు. పాఠశాలలో ప్రధానంగా నీటి సమస్య వుందని ఆ సమస్య పరిష్కారంలో తమ వంతు సహకారం అందించాలని,అదేవిధంగా విద్యార్థుల క్రమశిక్షణ, వేషధారణ, విద్య విషయంలో కఠినంగా వుంటామని అందుకు మీ సహకారం వుండాలని కోరారు.త్వరలో స్టడీ హవర్స్ ప్రారంభిస్తామని, అపారమైన అనుభవం, ఉన్నతమైన అర్హతలు వున్న ఉపాధ్యాయుల బృందం ఇప్పుడు అందుబాటులో వుందని, వారి అనుభవాన్ని, అర్హతలను వినియోగించుకుంటే విద్యార్థుల భవిష్యత్ కు మంచి పునాది అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు. పిల్లల,పాఠశాలభాధ్యత పంతుళ్ళకేనా.. పేరెంట్స్ కు లేదా..! బినాలుగు వందల విద్యార్థులకు...నలుగురు తల్లిదండ్రుల హాజరు.విద్యార్థుల తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం కేసముద్రం (కల్వల) ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో శనివారం ఉదయం నిర్వహించారు. పాఠశాలప్రధానోపాధ్యాయుడు అధ్యక్షత నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల, కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.ముఖ్యంగా ఈ సమావేశాన్ని పరిశీలిస్తే 422 మందివిద్యార్థులుంటే నలుగురు తల్లిదండ్రులు ఈ సమావేశానికి హాజరయ్యారంటే, తల్లిదండ్రులకు తమ పిల్లల చదువుమీద ఎంత శ్రద్ధ వుందో అర్థమవుతోంది.తల్లిదండ్రులు తాము సంపాదించేది, శ్రమించేది తమ పిల్లల చదువు, భవిష్యత్ కోసం అంటారు.రండి, సమస్య చెప్పండి,సలహా ఇవ్వండి, మీ పిల్లలు, మా విద్యార్థుల భవిష్యత్ కు మంచి మార్గం వేద్దాం అని ప్రధానోపాధ్యాయులు పిలుపునిస్తే తల్లిదండ్రుల హాజరు కనీసం పావులొంతు కూడా లేదు. ఇది ఆలోచించాల్సిన అవసరం. ఈ విషయంపై తల్లిదండ్రులకు తెలియచెప్పాల్సిన భాధ్యత కూడా వుంది.మా వద్ద సాయంత్రం 5 నుండి ఉదయం 8 వరకే వుంటారు, మిగతా సమయం స్కూల్లో వుంటారు, కాబట్టి ఉపాధ్యాయులదే మా పిల్లల బాధ్యత అనేకన్నా, మేం ఇంటికాడ చూసుకుంటాం, మీరు బడిలో చూసుకోండి అనడం రెండు చేతులతో చప్పట్లు కొట్టినట్లు వుంటది.

# కాంట్రాక్టు కార్మికుల జీవితాలతో ఆడుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం

- జాదవ్ రమేష్ నాయక్

**మరిపెడ,సెప్టెంబర్21 (ప్రజా జ్యోతి) :**
మన నిధులు మన నియామకాలు మన నీళ్ళు అని ఉవ్వెత్తున ఎగిసిన తెలంగాణ ఉద్యమం లో మాన ప్రాణాలు అడ్డు పెట్టీ తెలంగాణ కోసం ఉద్యమం లో పాల్గొన్నది తెలంగాణ కాంట్రాక్టు కార్మికులు వారిని విస్మరించిన వెలమల ప్రభుత్వం, వారి మనో భావాలను దెబ్బ తీస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ ఒక ప్రకటనలో ధ్వజం ఎత్తారు.ఇవ్వాలా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విభాగాలలో ఔట్ సోర్సింగ్ రక్కసి వచ్చి నిరుద్యోగ యువత యొక్క ఆర్థిక పరిస్థితులను ఆసరా చేసుకొని వారి యొక్క నిపుణత ను వారి శ్రమను ఇటు ప్రభుత్వ కనుసన్నలలో నడుస్తున్న విభాగాలు, అటు ప్రయివేటు రంగం లో నడుస్తున్న పరిశ్రమలు తెలంగాణ లో దోచుకుంటున్నాయి కానీ ఈ తెలంగాణ రాష్ట్ర ము లో గత పదిహేనుసంవ్సరాలుగా కనీస వేతన జి.ఓ ను ఇప్పటి వరకు తేవక పోవడం వీరి దోపిడీ కి నాంది అని తెలియచేసారు.ఇవ్వాలా కాంట్రాక్టు కార్మికులు గా ఎస్సీ లు , ఎస్టి లు , బీసీ లు అత్యధికముగా ఈ విధముగా శ్రమ దోపిడి కి తెలంగాణ లో గురి అయి చాలి చాలని జీతాలతో కుటుంబాలను నడపలేక పిల్లలకు నాణ్యమయిన చదువులు చదివించలేక ఆత్మ హత్యలు చేసుకుంటున్నారు. దీని ప్రభుత్వ పెద్దలు గమనించి త్వరిత గతిన పెండింగ్ లో ఉన్న జి. ఓ నువిడుదల చేయాలి అని లంబాడీల ఐక్య వేదిక డిమాండ్ చేస్తుంది అని తెలియ చేసారు. చేయని యెడల ప్రజా సంఘాలతో, కార్మిక సంఘాలతో ఐక్య కార్య చరణను రూపొందిస్తాం అని తెలియ చేసారు.ఇప్పటికీ అయిన ఈ రాష్ట్రం కార్మిక శాఖ మంత్రి ని నియమించాలి అని అన్ని శాఖ లను ముఖ్య మంత్రి దగ్గర పెట్టుకోకుండా దాని లో అత్యధిక



జనాభా కలిగిన తెగ గా ఈ రాష్ట్రము లో ఉన్న లంబాడీల యొక్క ప్రాతినిధ్యం ఉండే లాగా మంత్రి పదవి ఇవ్వాలని అలాగే లంబాడీల వ్యతిరేకి సితక్కను వర్గీకరణ కమిటీ లో పెట్టీ లంబాడీ బిడ్డకు అవకాశం ఇవ్వకుండా చేయడం రేవంత్ రెడ్డి కపట ప్రేమకు నిదర్శనం అని ఘాటుగా స్పందించారు.ఎస్సీ , ఎస్టీ, బీసీ ల వర్గీకరణ తో లాభం ఉండదు అని తెలియ చేసారు. దీని ద్వారా కపట ప్రేమ చూపించే కొన్ని కులాలకు మాత్రమే లాభం ఉంటుంది అని తెలియ చేసారు, ఈ దేశం లో కులాల పరముగా, తెగలగా పరముగా , జన గణన జరగాలి కానీ ఇవి చేయకుండా జంతువుల జనాభా లెక్కించడం లో ఈ మనువాద ప్రభుత్వాలు అత్యుత్సాహం చూపిస్తున్నాయి అని , తెలంగాణ లో బీహార్ లాగ అన్ని కులాల జన గణన జరపాలి అని డిమాండ్ చేసారు.తెగల యొక్క, కులాల యొక్క ఆర్థిక స్థితి గతులు, స్థిర చర ఆస్తుల స్థితి గతులు , విద్యా ఆరోగ్య పరము అయిన స్థితి గతులు ఇలా జీవ ప్రమాణిక రేటు నీ నిశ్చయించే ప్రపంచ స్థాయి సాంకేతిక ప్రమానాలను అధ్యయనం చేసిన తరువాత మాత్రమే వర్గీకరణ మీద దృష్టి పెట్టాలి అని అది కూడా జనాభా దామాషా ప్రకారం ఎవరి జనాభా ఎంతో వారికి అంత వాట ఇవ్వాలి అని ఏ టూ జెడ్ వర్గీకరణ జరగాలి అని డిమాండ్ చేసారు.

## నిఖార్సైన తెలంగాణ వాది కొండా లక్ష్మణ్ బాపూజీ

- భాజపా జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):**




ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, నిఖార్సైన తెలంగాణ వాది కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా శనివారం నగరంలోని కొత్తవాడలో భాజపా జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, నిరంకుశ నిజాం వ్యతిరేక, తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన తెలంగాణ తొలితర ఉద్యమ నాయకుడు, నిఖార్సైన తెలంగాణ వాది, తెలంగాణ రాష్ట్రం కోసం మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలివేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు భాజపా నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ కు పితృవియోగం.

-మాజీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.





**రాయపర్తి మండలం సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి :**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఊకల్ గ్రామము బాలాజీ తండా గ్రామంలో శనివారం మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ తండ్రి బానోత్ కేవుల నాయకు అనారోగ్యంతో శనివారం మరణించగా, వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి జెడ్పిటిసి రంగకుమార్ గౌడ్ తెరాస మండల ప్రధాన కార్యదర్శి స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్యక్రమాలు విజయవంతం కావాలన్నా మహిళలే కీలకం.

**-కూచన ప్రకాష్ మండల పంచాయతీ అధికారి.**





**రాయపర్తి మండలం సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి :**
స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం పెరకవేడు గ్రామపంచాయతీ లోని మహిళా సంఘం భవనం నందు మహిళలకు సమావేశం నిర్వహించి వారికి తడి చెత్త పొడి చెత్త నిర్వహణ, పౌష్టికాహారం, ప్లాస్టిక్ నిషేధము పై వివరించి స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేయించి మానవహారం చేయించడం జరిగింది అని మండలం పంచాయతీ అధికారి కూచన ప్రకాష్ తెలిపారు.. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళా సంఘాల సభ్యులు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

## కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘనంగా నివాళులు

**- తెలంగాణ భవన్లో నివాళులర్పించిన ఎంపి రవిచంద్ర**



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):**
తెలంగాణ బాపూజీ 12వ వర్ధంతి సందర్భంగా శనివారం తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు, బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర పాల్గొన్నారు. ముందుగా బాపూజీ చిత్రపటానికి పూలదండలు వేసి, పూలు జల్లి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ న్యాయవాదిగా, మంత్రిగా, పోరాటయోధుడిగా తెలంగాణ సమాజానికి, బడుగు బలహీన వర్గాలకు బాపూజీ చేసిన సేవల్ని ప్రస్తుతించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీలు బడుగుల లింగయ్య యాదవ్, రావుల చంద్రశేఖరరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జాజాల సురేందర్, బాల్క సుమన్, బొల్లం మల్లయ్య యాదవ్, నోముల భగత్, బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ దాసోజు శ్రావణ్ కుమార్, జూలూరు గౌరీశంకర్, చిరుమళ్ల రాకేష్, గజ్జెల నగేష్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, వాసుదేవ రెడ్డి, ఉపేంద్రాచారి, దూదిమెట్ల బాలరాజ్ యాదవ్, గోసుల శ్రీనివాస్ యాదవ్ తదితర ప్రముఖులు బాపూజీ చిత్రపటానికి పూలుజల్లి నివాళులర్పించారు.

# మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ కు పితృ వియోగం

**కేసముద్రం ,సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):**
మహబూబాబాద్ మాజీ శాసన సభ్యులు బాణోత్ శంకర్ నాయక్ గారి తండ్రి కేవ్లా నాయక్ (105) గారు శనివారం మృతి చెందినారు. వీరి స్వగ్రామం తొర్రూరు మండలం ఊకల్ గ్రామం. కేవ్లా నాయక్ నాయక్ కు 5 గురు అన్న తమ్ములు, ముగ్గురు అక్కాచెల్లెళ్ళు, మరియు కేవ్లా నాయక్ కి ఆరు గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు సంతానం మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ కేవ్లా నాయక్ కి నాలుగవ సంతానం. శంకర్ నాయక్ మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే గా 2 సార్లు చేసారు. తండ్రి మరణం తో శంకర్ నాయక్ దుఃఖ సాగరంలో మునిగిపోయారు. కేవ్లా నాయక్ అంతిమ సంస్కారం ఆదివారం జరుగనుంది. ఇదిలా వుండగా కేవ్లా నాయక్ గారి మృత దేహానికి మాజీ మంత్రి దయాకర్, రెడ్యానాయక్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. వీరి వెంట మాజీ ఎంపీపీ ఓలం చంద్రమోహన్, మాజీ జెడ్పిటిసి శ్రీనాథ్



రెడ్డి, మాజీ మార్కెట్ చైర్ పర్సన్ నీలం సువాసిని దుర్గేష్, సింగిల్ విండో డైరెక్టర్ రవీందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు డాక్టర్ నజీర్ , ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, కొమ్ము రాహుల్, మాజీ సర్పంచ్ ప్రభాకర్, మాజీ టౌన్ అధ్యక్షుడు నల్ల కిరణ్, బండారి గోపి, శతకోటి నరేష్, సాయి, లింగాల పిచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్రతి నెల నో బ్యాగ్ డే

**- ఎల్పీజీ గ్యాస్ వినియోగంపై విద్యార్థులకు అవగాహన**

**వాజేడు, ప్రజాజ్యోతి:**
"నో బ్యాగ్ డే" సందర్భంగా విద్యార్థులతో కలిసి ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులందరు మండల కేంద్రంలోని భారత్ గ్యాస్ (ఏజెన్సీ) గోదాంను క్షేత్ర పర్యటనలో భాగంగా శనివారం సందర్శించారు. విద్యార్థులు విన్న అంశాల కంటే ప్రత్యక్షంగా చూసిన అంశాలను ఎక్కువగా గుర్తుంచుకుంటారని వారికి ప్రత్యక్ష అవగాహనను కలిగించుటకు విద్యార్థులను భారత్ గ్యాస్ గోదాం సందర్శన చేయించడం జరిగిందని ప్రధానోపాధ్యాయుడు సోయం ఆనందరావు అన్నారు. ఎల్పీజీ గ్యాస్ వినియోగం, గ్యాస్ వాడకంలో తీసుకోవలసిన జాగ్రత్తలు అలాగే గ్యాస్ నిల్వ చేసే పద్ధతులు, గ్యాస్ ప్రమాదాలు జరిగే పరిస్థితులపై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి జిల్లా వినియోగదారుల సమాఖ్య అధ్యక్షుడు, ఆంగ్ల ఉపాధ్యాయుడు చల్లగురుగుల మల్లయ్య విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు సామాజిక, జీవన నైపుణ్యాల గురించి తెలుసుకుంటారని పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు పోరిక స్వరూప్ సింగ్ అన్నారు. అనంతరం ప్రతినెల నో బ్యాగ్ డే సందర్భంగా విద్యార్థులందరు ఏదో ఒక కార్యాలయాన్ని గానీ లేదా ఏజెన్సీని గాని సందర్శించి ఇలాంటి సమాచారాన్ని తెలుసుకోవాలని, క్షేత్ర పర్యటనలో నో బ్యాగ్ డే




సందర్భంగా ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసినందుకు మండల విద్యాధికారి టి. వెంకటేశ్వర రావు పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రంగు ఆనంద్, పోరిక రవికుమార్, నూనవత్ శ్రీకాంత్, బొగ్గం కుమార్ బాబు, కంచు ప్రభాకర్, తెల్లం రాజ్యలక్ష్మి, షిందే రాజేష్, జర్పుల వస్య, కోకిల శ్రీరంగం, గ్యాస్ గోదాం ఆపరేటర్ కృష్ణవేణి, ఎన్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# త్యాగధనుడు కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు..

**-పద్మశాలి ముద్దుబిడ్డ కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగించాలి**

**-సంగెం మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల నరహరి**

**సంగెం,సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి):**
తెలంగాణ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని సంగెం మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల నరహరి అన్నారు.శనివారం మండల కేంద్రంలోని పద్మశాలి భవనంలో మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బాపూజీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల నరహరి మాట్లాడుతూ..తొలిమలి దశ తెలంగాణ సాధన పోరాటంలో కొండా లక్ష్మణ్ బాపూజీ కీలక పాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు.1969లో తన మంత్రి పదవిని కూడా వదులుకున్న త్యాగధనుడని కొనియాడారు.నిజం వ్యతిరేక పోరులో ఒకవైపు పాల్గొంటూనే,మరోవైపు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా వందేమాతరం,క్విట్ ఇండియా ఉద్యమాల్లోనూ కొండా లక్ష్మణ్ బాపూజీ భాగస్వామి అయ్యారన్నారు.ఎమ్మెల్యేగా,డిప్యూటీ స్పీకర్ గా,మంత్రిగా వివిధ హోదాల్లో ప్రజలకు సేవ చేయడంతో పాటు నిరంతరం బడుగు



బలహీన వర్గాల సంక్షేమానికి కొండా లక్ష్మణ్ బాపూజీ తపించారని పేర్కొన్నారు.కాగా రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 27న జరిగే కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని రాష్ట్ర ఉత్సవంగా జరుపుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల పద్మశాలి కుల బంధువులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సంగెం పద్మశాలి సంఘం అధ్యక్షులు బిట్ల సత్యనారాయణ,ఇప్పకాయలమనోహర్,రమేష్,సంపత్,తదితరనాయకుల పాల్గొన్నారు

# మత్తు పదార్థాలతో జీవితం చిత్తు చేసుకోవద్దు

**– మిల్స్ కాలనీ సీఐ పీ మల్లయ్య**

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):**

మత్తు పదార్థాలు సేవించడం వల్ల జీవితాలు చిత్తవుతాయని మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ పి మల్లయ్య అన్నారు. శనివారం నగరంలోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్స్ స్పెక్టర్ మల్లయ్య ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, మత్తు పదార్థాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మత్తు పదార్థాలైన గంజాయి వంటివి సేవించడం వల్ల జీవితం నాశనమవుతుందని, అనారోగ్యాల బారినపడి కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు, వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. అలాగే సైబర్ నేరాలు పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అపరిచిత వ్యక్తులు పంపే మెసేజ్ లకు బదులు ఇవ్వద్దని తెలిపారు. ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీల వంటి




వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితో పంచుకోవద్దని తెలిపారు. సైబర్ నగరానికి గురైతే టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ 1930 ఆవశ్యకతను ప్రజలకు తెలిపారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ మల్లయ్య తో పాటు ఎస్ఐలు, ఇతర పోలీసు సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ అయ్యిన రైతులకుపట్టా పాస్ బుక్కులు వెంటనే ఇవ్వాలి సిపిఐ ఎంఎల్

**–సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్.**

**టేకుమట్ల సెప్టెంబర్ 21 ప్రజాజ్యోతి న్యూస్ :**

రైతులు జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో రిజిస్ట్రేషన్ చేసుకునిమూడు నెలలు గడుస్తున్న పట్టాబుక్కులు ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అన్నారు.పోస్టాఫీస్ ద్వారా వస్తాయిఅని అధికారులు అంటున్నారు.కానీ ఇప్పటివరకు ఎక్కడ ఏ పోస్టాఫీస్ లో కూడా వచ్చిన దాకలాలు లేవు.రైతులుఆశతో బ్యాంకురుణాలకోసం ఎదురుచూస్తున్నారు. వన్ బి తీసుకపోతే బ్యాంకువాళ్ళు రుణాలుఇవ్వడంలేదు పట్టాబుక్కుఉంటేనే ఇస్తామంటున్నారు. తక్షణమే పట్టాబుక్కులు అందించాలని జిల్లా రెవెన్యూఅధికారులను ప్రభుత్వాన్నిడిమాండ్ చేస్తున్నాం.ధరణిలో మార్పులు చేస్తామని అన్న ప్రభుత్వం నిర్లక్ష్యంచేస్తుంది.సన్న చిన్నకారురైతుల భూములుపట్టాలు కాక కొన్నిసంవత్సరాలుగా భూమిలో కాస్తులో ఉంటున్నారు కానీ ఉన్న వారి పేరు మీద పాని నకల్లో ఆ సర్వే నెంబర్లో భూములు ఉండడం లేదు వేరే వారి పేరు మీద ఉంటున్నాయి. మా భూములకు పట్టాలు కావాలని గత ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకున్న దాఖలు లేదు. ఈకాంగ్రెస్ ప్రభుత్వమైనా మళ్లీ సాదా బైనామ తీసుకొచ్చి రైతులకు



పట్టాలిస్తాదని ఆశతో ఎదురుచూస్తున్నారు.అసైన్మెంట్ భూములు దున్నుకుంటున్న వారు పట్టాలకునోస్కున్న దాఖలాలు లేవు పట్టాదారుచనిపోతే వారి వారసత్వానికి పట్టాలు చేసే పరిస్థితి లేదు రెవిన్యూ చట్టం సవరణ చేసి ఈ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఈకార్యక్రమంలోజిల్లా కమిటీసభ్యులు కసరవేణి కుమార్, సాదాశ్రీనివాస్, ప్రకాష్ పాల్గొన్నారు.

# మండల ప్రజలు ఏకం కండి.. గ్రామాల నుండి గంజాయి మహమ్మారిని తరిమికొట్టండి..

**– గంజాయి విక్రయించిన, సేవించిన, రవాణా చేసిన సహించేది లేదు..**

**– మీకు తెలిస్తే వెంటనే పోలీసు స్టేషన్ నెంబర్ 8712685028 కి సమాచారం అందించాలి**

**– సీఐ రాజగోపాల్**

**పర్వతగిరి, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి) :**

పర్వతగిరి మండలంలో శుక్రవారం రోజు సాయంత్రం పర్వతగిరి ఎస్ ఐ ప్రవీణ్ పోలీస్ సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మూడు చక్రం తండ కు వెళ్ళు దారిలో గల బోడు (చిన్న గుట్ట) వద్దకు చేరుకోగానే, అక్కడ ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా వుండి, వారి చేతిలో బ్యాగ్ కలదు. ఆబ్యాగును పరిశీలించి అందులో గంజాయి ఉందని గుర్తించారు. ఏ1అక్కల నితిన్ తండ్రి రమేష్, 21 సం.లు, పెరుక, పర్వతగిరి, ఏ2.మున్జం పెల్లి కార్తిక్ తండ్రి వెంకటేశ్వర్లు, రజక, అన్నారం గ్రామం, వద్ద నుండి సుమారు 838 గ్రాముల ఎండు గంజాయి (దీని విలువ సుమారు %=o%. 20,950/- ) స్వాధీన పరచుకొని అక్కల నితిన్, ముంజంపల్లి కార్తిక్ మరియు వీరి వద్ద గంజాయి కొనుగోలు చేసి సేవించిన మరో ఇద్దరు వ్యక్తులు తరుణ్, ముంజాలకుంట, జగన్ మోత్య తండ కు చెందిన వ్యక్తుల పై కేసు నమోదు చేసారు. అక్కల నితిన్, మున్జంపెల్లి కార్తిక్ లను ఈరోజు రిమాండ్ కి తరలించారు, మరో ఇద్దరు వ్యక్తులు పరారీ లో ఉన్నారని తెలిపారు. పర్వతగిరి మండల ప్రజలు గంజాయి గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు స్టేషన్ నెంబర్




8712685028 కి సమాచారం అందించాలి అని సూచించారు . గంజాయి ఎవరు విక్రఇంచిన, సేవించినా వారి పై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఈస్ట్ జోన్ డిసిపి పి రవీందర్, మాముసుర్ ఏసీపీ బి తిరుపతి హెచ్చరించారు. .మారుమూల ప్రాంతం వరకు ఈ గంజాయి మహమ్మారి వచ్చింది ఇప్పుడు ప్రతి ఒక్కరు మేల్కొని పోలిసులకు సహకరించకపోతే భవిష్యత్తు పిల్లల జీవితాలు అంధకారమే అని అన్నారు.మండల పరిధిలో గంజాయి మత్తు పదార్థాలకు సంబంధించిన రవాణా కాని ఎవరైనా అమ్మిన కోనుగోలు సమాచారం స్థానిక పోలీస్ స్టేషన్ కు గాని డయల్100 కి సమాచారం అందించి, గంజాయి ,మత్తు పధార్థాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యంమై గంజాయి రహిత మండలం గా మార్చాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక యస్ఐ భోగం ప్రవీణ్, కానిస్టేబుల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# బండి కుమార్ను పరామర్శించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి.



**రాయపర్తి మండలం సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి :**

స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం గత కొద్దీ రోజుల క్రితం ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ కు గురై వరంగల్ లోని సత్య హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రాయపర్తి మండలం, పెరికేడు గ్రామ పార్టీ నాయకులు బండి కుమార్ ను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని కోరిన రాయపర్తి మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మండల పార్టీ ఉపాధ్యక్షులు భూక్య సమ్మేయ్య నాయక్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య మండల ముఖ్య నాయకులు ఊళ్ళేంగుల నర్సయ్య రాయపర్తి టౌన్ యూత్ అధ్యక్షులు పీరని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన మాల మహానాడు ఉద్యోగ సంఘం

**-అధ్యక్షుకమటం వీరస్వామి.**




**రాయపర్తి మండలం సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి :**

రాయపర్తి మండల పోలీస్ స్టేషన్లో గత కొద్దిరోజుల క్రితం నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కే. శ్రవణ్ కుమార్ ను, మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి వరంగల్ ఉమ్మడి వరంగల్ జిల్లా మాల మహానాడు ఉద్యోగ సంఘం అధ్యక్షులు కమటం వీరస్వామి మాల మహానాడు మండల యూత్ అధ్యక్షులు ఉబ్బనీ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐ.టీ.యూ.సీ ఆటో యూనియన్ మండల కమిటీ ఎన్నిక.

**రాయపర్తి మండలం సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి :**



ఏఐ.టి.యూ.సి ఆటో యూనియన్ మండల కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షునిగా ఎం.డి రఫీ,ఉపాధ్యక్షునిగా చందు లక్ష్మణ్,గౌరవ అధ్యక్షునిగా బిల్లా సుధీర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జనగాం సురేష్,సహాయ కార్యదర్శి కొండ సదానందం,కోశాధికారి ఎండి షరీఫ్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి బషీర్,సలహాదారులుగా మైన్,డెక్క రఘు,ఎండి యూసుఫ్,గూగులోత్ సౌమ్య,సురేందర్,నిమ్మల రవి,సభ్యులు రాజు, రామంచ రమేష్, పిట్టల రమేష్,. గుడ్ల రవి,బుర్ర అశోక్, రంగు కుమార్ నియమితులయ్యారు.

# గుడుంబా స్థావరాలపై దాడులు..



**ఇనుగుర్తి సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి):**
మండలంలోని లాలుతండలో గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు దాడులను నిర్వహించారు.10 లీటర్ల నాటుసారా,400లీటర్ల బెల్లం పానకంను ధ్వంసం చేసి తహసీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై రాజేశ్వరి తెలిపారు.ఈ కార్యక్రమంలో సుధాకర్, మల్లికార్జున్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి నెల పిల్లల ఎత్తు బరువుల పరీక్షలు చేయాలి

**చిట్యాల( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్ 21 :**



మండలంలోని కైలాపూర్ గ్రామ అంగన్వాడీ కేంద్రంలో టీచర్ కవిత ఏర్పాటు చేసిన గ్రోత్ మేళా పోషణ మాస ఉత్సవాలకు హాజరైన డాక్టర్ రాకేష్ మాట్లాడుతూ పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల పిల్లలందరూ ప్రతి నెల వారి బరువు ఎత్తులను పోషణ లోపాలను గుర్తించాలి అని అన్నారు. బరువు తక్కువగా ఉంటే ఎన్ఆర్సికి రిపేర్ చేయాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యల పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జయప్రద ఏఎన్ఎం ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి



**చిట్యాల( ప్రజా జ్యోతి )సెప్టెంబర్ 21 :**
కొండా లక్ష్మణ్ బాపూజీ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆయన సేవలు మరువలేనివని అంబేద్కర్ యువజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య అన్నారు శనివారం మండల కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రమటానికి పూలమాలలు వేసి వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ ఉద్యమంలోకీలకమైన పాత్ర పోషించిన మహనీయుడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తొలితరం ఉద్యమానికి ముందు ఉండి నడిపించడమే కాకుండా క్విట్ ఇండియా గేర్ ముల్కీ ఆందోళన కార్యక్రమాలు చేపట్టి పోరాటం చేసిన యోధులని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక కార్యదర్శులు యుగేందర్ అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు గుర్రం తిరుపతి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**హనుమకొండ జిల్లా కమలాపూర్,సెప్టెంబర్ 21( ప్రజాజ్యోతి):**
హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని సేవా భావంతో ఏర్పడినటువంటి స్నేహ సేవా ఫౌండేషన్ కానిపర్తి గ్రామంలో దాసరి బిక్షపతి . ముత్తయ్య వయసు 45 సంవత్సరాలు కులము మాల మృతి చెందాడని తెలుసుకొని అతని కుటుంబానికి స్నేహ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అతని ఇద్దరు కుమార్తెల పేరుపై 10000/- రూపాయలు సమృద్ధి యోజనా పథకంలో డిపాజిట్ చేశారు. అనంతరం 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమానికి దాతలు వ్యవహరించిన వారు స్నేహ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి 2000/- రూపాయలు, స్నేహసేవా ఫౌండేషన్ వర్కింగ్ అధ్యక్షులు జనగాని సుమన్ గౌడ్ 2000 /-రూపాయలు,ప్రధాన సలహాదారులు మాటూరి రమణాచారి .1000/- రూపాయలు, ఫౌండేషన్ అధ్యక్షులు పాగాల నరేందర్ రెడ్డి 1500 రూపాయలు, ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు తొగరి హనుమయ్య 2500/- రూపాయలు,ప్రసాద్(దుబాయ్ )2500/- రూపాయలు,సంయుక్త కార్యదర్శులు జనగాని కుమారస్వామి (దుకాణం ) 1000/-రూపాయలు, ఉపాధ్యక్షురాలు మాదిరెడ్డి సంధ్యారాణి 500/- రూపాయలు, తొగరి అశోక్ 500/-రూపాయలు, సన్నపు రాంబాబు



500/-రూపాయలు, సన్నపు,సూరయ్య( మెడికల్ ) 500/-రూపాయలు విరాళాలుగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శులు కోడిగుటి చేరాలు, జనగాని రమేష్, పెండెం ఉమారాణి, సన్నపు పద్మ , మీడియా కో ఆర్డి నెటర్ కతేర్ల క్రాంతి కుమార్, ప్రచారకార్యదర్శులు జనగాని అశోక్, బాడీ ఫ్రీజర్ కో ఆర్డి నెటర్ యాలాల ఎల్లస్వామి, సన్నపు కళావతి, తొగరి రేఖ, సన్నపు రాజయ్య, సన్నపు సురేందర్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాధన కోసం పరితపించిన మహానుభావుడు కొండ లక్ష్మణ్ బాపూజీ

**శాయంపేట సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి :**
తెలంగాణ సాధన కోసం పరితపించిన మహానుభావుడు కొండ లక్ష్మణ్ బాపూజీ అని వంగర సాంబయ్య కొనియాడారు. శనివారం బాపూజీ వర్ధంతిని పురస్కరించుకొని తన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజాం వ్యతిరేక ఉద్యమం, వందేమాతర ఉద్యమం ప్రత్యేక తెలంగాణ ఉద్యమం సహాక రోద్యము ఆత్మగౌరవ ఉద్యమం దళిత బహుజన ఉద్యమం వీటన్నిటికీ అండగా జెండాగా నిలిచిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు.నమ్మిన సిద్ధాంతాల కోసం జీవితాన్ని ధారబోసిన బహు అరుదైన నాయకుల్లో బాపూజీ ఒకరని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం శక్తివంచన లేకుండా కృషి చేశారు.నిజాం నిరంకుశ పాలన నుంచి సీమాంధ్ర వలస పాలకుల దోపిడీ నుంచి తెలంగాణ ప్రజలను బంధ విముక్తులను చేయడానికి రాజీలేని సమరం చేసిన యోధుడు చేనేత ఇతర చేతివృత్తుల కార్మికుల బతుకులో అన్నం మెతుకయ్యారని అన్నారు.బాపూజీ ది ఇతరుల ఆధిపత్యాన్ని సహించని వ్యక్తిత్వం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం బహుజనులకు రాజ్యాధికారం అనే రెండు ప్రాథమిక లక్ష్యాల కోసం తన రాజకీయ జీవితాన్ని కొనసాగించారని తెలిపారు.పౌర హక్కుల పై తీవ్ర నిర్బంధం కొనసాగుతున్న రోజుల్లో తాను ప్రజా చైతన్య కార్యక్రమాలను



రూపొందించారని తెలంగాణ రైతన్న సాయుధ పోరాటంలో నిర్బంధించబడిన వారికి పార్టీలతో నిమిత్తం లేకుండా న్యాయ సహాయం చేస్తూ కుట్ర కేసులను వాదించి గెలిచారని అంతటి యోధుడిని స్మరించుకుంటూ ఆయన చూపిన త్యాగబాటలో మనమంతా నడవాలని కోరారు.ఈ కార్యక్రమంలో చిందం రవి, వడ్డేపల్లి శ్రీనివాస్ , ఆడెపు అశోక్, బాసని మార్కండేయులు, కందగట్ల సంతోష్, మార్త సుమన్, నామని భద్రయ్య, సామల రమేష్, కొండ బత్తుల తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్ర పర్యటనతో విషయ పరిజ్ఞానం.

– ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ డా : వేణుగోపాల్ రెడ్డి.




**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 21 ( ప్రజాజ్యోతి ) :**
క్షేత్ర పర్యటనలతో విద్యార్థులు విషయ పరిజ్ఞానం, భావవ్యక్తికరణ నైపుణ్యం మెరుగుపడతాయని స్టేషన్ ఘనపూర్ తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డా: వేణు గోపాల రెడ్డి అన్నారు. ఒకేషనల్ ఎడ్యుకేషన్ ఐటీ /ఐటీ ఈ ఎస్ కోర్సులో భాగంగా మండల కేంద్రంలోని పాఠశాల విద్యార్థులు శనివారం స్థానిక కోటక్ మహీంద్రా బ్యాంక్ క్షేత్ర పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా బ్యాంక్ లో ఆర్థిక నిర్వహణ, లోన్స్ వివరాలు, సాంకేతికత వినియోగం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాల గూర్చి విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి, మంజుల బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# రాశి సీడ్స్ వారి పత్తి ప్రదర్శన

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి :**



రాశి సీడ్స్ నూతన పత్తి రకం రాశి స్విఫ్ట్ బిజి 2 ఫీల్డ్ సందర్శించారు. శనివారం మండలంలోని భీమదేవరపల్లి గ్రామంలో మారుపటి చెన్న రెడ్డి అనే రైతు చేనులో పత్తి ప్రదర్శన కేంద్రాన్ని రాశి సీడ్స్ వారు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాశి సీడ్స్ అధికారులు మాట్లాడుతూ రాశి స్విఫ్ట్ తక్కువ కాలంలో ఎక్కువ దిగుబడించే హైబ్రిడ్ , రసం పీల్చుపురుగులను, పచ్చ దోమ తెల్ల దోమ తామర పురుగులను సమర్థవంతంగా తట్టుకుంటుంది. పత్తి తీత సులభం ప్రస్తుత కాలంలో తక్కువ కాలంలో ఎక్కువ దిగుబడిని ఇచ్చే హైబ్రిడ్ రాశి స్విఫ్ట్ అని కంపెనీ టి ఎస్ ఎం వెంకటరమణారెడ్డి తెలిపారు .ఈ కార్యక్రమంలో పి ఓ లు హరీష్ గడ్డి శ్రీనివాస్, భీమదేవరపల్లీ, వంగర గ్రామాలకు చెందిన సుమారు సుమారు 100 మంది రైతులు పాల్గొన్నారు.

# కొండలక్ష్మణ్ బాపూజీఘనంగా వర్ధంతి

టేకుమట్లసెప్టెంబర్ 21 ప్రజాజ్యోతిన్యూస్ :

మండల కేంద్రంలో చేనేతసహకార సంఘాలనాయకులు, చేనేతకార్మికులు మరియుపద్మశాలి కాంగ్రెస్ పార్టీ నాయకులతో డిసిసి చేనేతవిభాగంజిల్లా అధ్యక్షుడు ఆడెపుసంపత్ కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి సందర్భంగా వారిచిత్రపటానికి పూలమాలవేసిఘన నివాళు లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూకొండ బాపూజీలక్ష్మణ్ బీసీ కులాలనుండిఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రాజకీయంగాఎదిగిన కాంగ్రెస్ పార్టీమహా నాయకుడుఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చేనేత జౌలీశాఖ మాజీ మంత్రిగా,స్వాతంత్ర్య సమరయోధుడు తెలంగాణతొలి మలిదశ ఉద్యమకారుడు తెలంగాణజాతిపితగా పిలవపడ్డాపద్మశాలి ముద్దుబిడ్డఅని వారు కొనియాడారు. ఈసందర్భంగా ప్రతి సంవత్సరంచేనేత కార్మికులకుకొండ లక్ష్మణ్ బాపూజీ పేరట అవార్డులు ఇవ్వడం ద్వారాచేనేత కళాకారులప్రతిభ ప్రపంచానికి తెలుస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన ఐ ఐ హెచ్ టి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హాండ్లుమ్మ్ టెక్నాలజీ కాలేజీకి కొండాలక్ష్మణ్ బాపూజీ



పేరును ప్రతిపాదించిపద్మశాలి పట్లతనఅంకిత భావాన్ని చూపించినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి యావత్ పద్మశాలి సమాజంతరుపున కృతజ్ఞతలుతెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలిమండల అధ్యక్షులు వంగనరేష్,పద్మశాలినాయకులుదూడంరాములు,పోలురమేష్,మాచర్లరా జేష్,మచ్చగిరిసారయ్య,మాచర్లరాజమౌళి,పెంటరంజిత్,రమేష్,వేణు,కోవ ూకుల హనుమంతు, పల్లెవేనసంపత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాతకు ఇంకెన్నాళ్లు అవమానం

-అంబేద్కర్ విగ్రహాలకు ప్రభుత్వ రక్షణ కల్పించాలి

-తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్

భీమదేవరపల్లి సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి:

అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి. అంబేద్కర్ విగ్రహాలకు ప్రభుత్వం రక్షణ కల్పిస్తూ దేశవ్యాప్తంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేప్యాల ప్రకాష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెదక్ జిల్లా శివంపేట మండలం కాంతం పల్లి గ్రామంలో గత మూడు రోజుల క్రితం అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం జరిగింది, బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు అహర్నిశలు కష్టపడి ఆర్థికంగా శారీరకంగా మానసికంగా ఇబ్బందులు పడుతూ తన కుటుంబాన్ని సర్వస్వం కోల్పోయి మనకు మన దేశానికి అతి పెద్ద లిఖిత భారత రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుడు ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాతకు అవమానం కలిగిస్తున్నారు. ఇటువంటి దాడులు ధ్వంసం చేయడానికి ప్రశ్నించారు అంబేద్కర్ విగ్రహాల చుట్టూ భారత దేశవ్యాప్తంగా ఎక్కడైతే విగ్రహాలు ఉన్నవో అక్కడ పకడ్బందీగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి, విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షిస్తూ చట్టపరమైన శాఖపరమైన కేసులతో పాటు ఎస్సీ ఎస్టీ



అట్రాసిట్ కేసు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అంబేద్కర్ భావజాలం ప్రజల్లోకి వెళుతుందని అంబేద్కరిస్టులు రోజురోజుకు పెరుగుతున్నారని చైతన్యవంతులు అవుతున్నారని ఓర్వలేక పోతూ విగ్రహాలను ధ్వంసం చేస్తున్నారు. 78 ఏళ్ల స్వాతంత్ర్య భారత దేశంలో మనువాదులు అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం సిగ్గుచేటు అన్నారు .ప్రపంచ దేశాలకు ఆదర్శంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నిలుస్తున్నారు మనదేశంలోనే కాకుండా ప్రపంచ దేశాలు అంబేద్కర్ను అంబేద్కర్ భావజాలాన్ని కొనియాడుతూ ప్రపంచ దేశాలు అంబేద్కర్ను కీర్తిస్తున్న తరుణంలో ఇటువంటి నీచమైన పనులు చేయడం చాలా బాధాకరం ఇటువంటివి పునరావృత్తం కాకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో మాదుగుల సంపత్ కుమార్, వేముల జగదీష్ ,మాదుగుల జయపాల్ ,ఇల్లందుల ప్రసాద్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# పద్మశాలి ముద్దుబిడ్డ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12 వ వర్ధంతి

పాలకుర్తి సెప్టెంబరు 21( ప్రజా జ్యోతి ) :

తెలంగాణ ఉద్యమ కారుడు,తెలంగాణా జాతిపిత పద్మశాలి ముద్దుబిడ్డ మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ 12 వ వర్ధంతిని మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలోశనివారం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గూడూరు చేనేత సహకార సంఘం చైర్మన్ రచ్చ.కృష్ణమూర్తి, మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు మాచర్ల.సారయ్య, ప్రధాన కార్యదర్శి పెనుగొండ.రమేష్ లు మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ తోలితరం ఉద్యమకారులు, మలిదశ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటంలో రాజీ పడకుండ హైదరాబాదు నడి ఒడ్డున జలదృశ్యంలోని తన సొంత భూమిని తృణప్రాయంగా ఇచ్చిన నాయకుడు అని, తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేసి తొంబై ఏళ్ళ వయసులో ఢిల్లీలోని జ%శీ%తర్ మంతర్ వద్ద ఎముకలు కొరికే చలిలో దీక్ష చేసిన గొప్ప తెలంగాణ వాది అని, ప్రతి సంవత్సరం చేనేత కార్మికులకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరిట అవార్డు లు ఇవ్వడం ద్వారా చేనేత కళాకారుల ప్రతిభ ప్రపంచానికి తెలుస్తుంది అని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హాండ్లూమ్, టెక్స్ టైల్ సంస్థకు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును ప్రతిపాధించి పద్మశాలిల పట్ల తన అంకిత భావాన్ని చాటాడని, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించడం ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి యావత్ పద్మశాలి సమాజం తరుపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు డాక్టర్ మేడారపు సుధాకర్, గౌరవ అధ్యక్షులు పెనుగొండ వెంకటేశ్వర్లు, మండల పద్మశాలి సంఘం కోశాధికారి కూరపాటి సుదర్శన్, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు చిలుకమారి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి చిదురాల మార్కండేయ, కార్యదర్శి చిలుకమారి సోమేశ్వర్, ముఖ్య సలహాదారులు కాటబత్తిని రమేష్, రాపోలు సత్యనారాయణ, మార్గం లక్ష్మీనారాయణ, పోగు చిరంజీవి, బిర్రు సోమన్న, చిలుకమారి ఉప్పలయ్య, మాజీ అధ్యక్షులు దేవసాని కృపాకర్, మాచర్ల పుల్లయ్య, చిలుకమారి శ్రీధర్, ఎనగందుల శ్రీనివాస్, గౌరయ్య, కామారపు సునీల్, శ్రీరామ్ వెంకటేశ్వర్లు, బిర్రు వెంకటేశ్వర్లు, మార్గం సాయి సందీప్, శ్రీను, చిలుకమారి వాసుదేవ్, మార్గం సతీష్, చిలుకమారి వరప్రసాద్, కోడం సాయిరామ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# గుగులోత్ అశోక్ అంతిమయాత్రలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.



రాయపర్తి మండలం సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి :

స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డా,,జాటోత్ రామచంద్రు నాయక్ మేనల్లుడు రాయపర్తి మండలం, ఎర్రకుంట తండాకు చెందిన గుగులోత్ అశోక్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి పార్థివదేహానికి నివాళులర్పించి, అంతిమయాత్రలో ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ పాటు పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మండల పార్టీ ఉపాధ్యక్షులు భూక్య సమ్మేయ్య నాయక్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య మండల ముఖ్య నాయకులు ఊళ్ళేంగుల నర్సయ్య గ్రామ పార్టీ అధ్యక్షుడు మాన్సింగ్ రాయపర్తి టౌన్ యూత్ అధ్యక్షులు పీరని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే దొంతి

-8 లక్షల రూపాయల చెక్కు ను అందచేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట/ప్రజాజ్యోతి :

నర్సంపేట డివిజన్ లోని చెన్నారావుపేట మండలం పదహారు చింతల తండాకు చెందిన బానోతు శ్రీనివాస్ అతని భార్య ప్రేమోన్మాది చేతిలో గత కొన్ని నెలల క్రితం దారుణ హత్యకు గురికాగా వారి పిల్లలు ప్రాణాపాయం నుండి గాయాలపాలై ప్రాణాపాయం నుడి బయటపడ్డ సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేకెత్తిన విషయం విదితమే.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బాధిత పిల్లలు బానోతు దీపిక,మదన్ లాల్ లకు పరామర్శించి భరోసా కల్పించారు.కాగా శనివారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బాధిత బానోతు దీపిక,మదన్ లాల్ లకు 8 లక్షల రూపాయల విలువ గల చెక్కు ను అందజేశారు.వారికి ఎల్లప్పుడూ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే దొంతి తెలిపారు.భవిష్యత్తులో వారి చదువులకు సంబంధించి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హామీ ఇచ్చారు.

# అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాస కార్యక్రమం నిర్వహణ

కొడకండ్ల / జనగామ, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి) : ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే పోషణ మాస కార్యక్రమాన్ని శనివారం మండలంలోని పెద్దబాయి తండా గ్రామపంచాయతీ లోని అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ సునీత ఆధ్వర్యంలో నిర్వహించారు.అనంతరం పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించి చేతులు శుభ్రం చేసుకొనుట లోని మెలకువలను, విధానాలను వివరించారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన 'చల్లా'



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ పరిధిలోని రెడ్డిపాలెం గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు గుండె కర్నాకర్ తండ్రి గుండె బుచ్చయ్య కొద్దిరోజుల క్రితం మృతిచెందారు. శనివారం పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి బుచ్చయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బుచ్చయ్య కుటుంబాన్ని అన్ని విధాలుగా అండగా ఉంటామని ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి తెలిపారు. ధర్మారెడ్డి వెంట స్థానిక కార్పొరేటర్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## నర్సింహులపేట మోడల్ స్కూల్లో అతిథి ఆధ్యాపక నియామకాలు



పత్రికా ప్రకటన

తేది:- 21/09/2024
TGMS & GJC
నర్సింహులపేట

TSMS NARSIMHULAPET MAHABUBABAD (DIST) 506 324

అతిథి అధ్యాపకుల నియామకం.

స్థానిక నర్సింహులపేటలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల యందు 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం వరకు జీవశాస్త్రం/బాటని, సోషల్/ఎకనామిక్స్ బోధించుటకు అనుభవం మరియు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి అప్లికేషన్స్ స్వీకరించడం జరుగుతుంది.

అభ్యర్థులు M.Sc., Botany/M.A. Economics ఉత్తీర్ణులై B.Ed సర్టిఫికేట్స్ కలిగి ఉన్న వారు అర్హులు. తరగతులు E/M లో బోధించే సామర్థ్యం కలిగి ఉండాలి.

ప్రతి నెల 100 (వంద) పీరియడ్స్ వరకు మాత్రమే గౌరవ వేతనం పీరియడ్‌కు 182/- రూ॥ల చొప్పున నెలకు 18,200 చెల్లించబడును. ఈ నియామకం తాత్కాలికమైనది.

అర్హత, ఆసక్తి గల వారు ఈ నెల 23 వ తేదీన అనగా సోమవారం రోజు ఉదయం 10.00 గంటలకు మోడల్ స్కూల్, నర్సింహులపేట యందు తగిన ధృవీకరణ పత్రాలతో ఇంటర్వ్యూ మరియు డెమో క్లాస్‌కి హాజరు కాగలరని ప్రిన్సిపాల్, G. నర్సిరెడ్డి గారు తెలియజేసినారు.

21/09/24
PRINCIPAL

**నర్సింహులపేట సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి) :** స్థానిక నరసింహులపేట మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల యందు తొమ్మిదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం వరకు జీవశాస్త్రం బాటని సోషల్ ఎకనామిక్స్ సబ్జెక్టులు బోధించుటకు అనుభవం మరియు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి అప్లికేషన్స్ స్వీకరించడం జరుగుతుంది అని పాఠశాల యొక్క ప్రిన్సిపల్ తెలిపారు. ఈ యొక్క బోధన చేసే వారికి కావాల్సిన అర్హతలుగా ప్రతి ఒక్క అభ్యర్థి కూడా ఎమ్మెస్సీ బాటని, ఎంఏ ఎకనామిక్స్, ఉత్తీర్ణులై అలాగే బీఈడీ సర్టిఫికెట్ కలిగి ఉన్నవారికి మొదటి అవకాశం అని పాఠశాల యాజమాన్యం తెలిపారు అందుకు అభ్యర్థులకు తగిన వేతనంగా ప్రతి నెలలో 100 తరగతిలు నిర్వహించగా గౌరవ వేతనంగా ప్రతి ఒక్క తరగతికి 182 రూపాయల చొప్పున గౌరవ వేతనం 18200 రూపాయలను చెల్లించబడుతుందని తెలిపారు ఈ యొక్క నియామకం తాత్కాలిక ప్రాతిపదికన తీసుకోవడం జరుగుతుందని అన్నారు పైన తెలిపిన అర్హతలు కలిగిన అర్హత కలిగి ఆసక్తి కలిగి ఉన్నవారు ఈనెల సెప్టెంబర్ 23వ తేదీన అనగా సోమవారం రోజు ఉదయం 10 గంటలకు నర్సింహులపేట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ నందు తగిన ధ్రువపత్రాలతో ఇంటర్వ్యూ మరియు డెమోకి హాజరు కావలసిందిగా ప్రిన్సిపాల్ జి నర్సిరెడ్డి తెలిపారు.

# వానాకాలం ధాన్యం కొనుగోళ్ళకు ప్రణాళికలు సిద్ధం చేయాలి





- జిల్లా కలెక్టర్ డా. సత్య శారద
- జిల్లా లక్ష్యం 2 లక్షల 40 వేల మెట్రిక్ టన్నులు
- జిల్లా వ్యాప్తంగా 203 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- రైతులు నాణ్యతతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):** వానాకాలం ధాన్యం కొనుగోళ్ళకు పటిష్ట కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వానాకాలం ధాన్యం కొనుగోలు కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనపై వ్యవసాయ, పౌర సరఫరాలు, సహకార, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ, తూనికలు, కొలతల శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 వానాకాలం ధాన్యం కొనుగోలుకు సన్నద్ధం కావాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ సంవత్సరంలో 2 లక్షల 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని, 203 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు, టార్పాలిన్స్, గన్ని బ్యాగులు, తేమ సాంద్రత కొలిచే యంత్రాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో సన్నరకం ధాన్యం ఎక్కువ సాగుచేసారని తెలిపారు. ఈ సంవత్సరం వ్యవసాయ శాఖ అధికారులు ఆయా మండలాల వారీగా ధాన్యం పండించిన రైతులు వివరాల నివేదిక అందించాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారుల నివేదిక ఆదారంగా కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచాలని కలెక్టర్ సూచించారు. ఎలక్ట్రానిక్ కాంటాలు ఉపయోగించాలని, ధాన్యం తూకం విషయంలో అవకతవకలు జరగకుండా చూడాలని తూనికలు, కొలతల శాఖ అధికారి తనిఖీలు నిర్వహించి సీల్స్ పరిశీలించాలని ఆదేశించారు. జిల్లాలో పండించిన ధాన్యం మిల్లింగ్ చేసేందుకు మిల్లులను ట్యాగింగ్ చేయాలని తెలిపారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు రవాణా చేసేందుకు సౌకర్యం కల్పించాలని రవాణాశాఖ అధికారులకు సూచించారు. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా ధాన్యం నిలువ చేయడానికి అనుకూల స్థలాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా ఎంచుకోవాలని సూచించారు. ధాన్యం రవాణా, ట్రాక్ షీట్ విషయంలో తగు జాగ్రత్తలు వహించాలని, రైతులు దళారులను నమ్మి మోసపోకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయాలు చేసే విధంగా తగు సూచనలతో కూడిన కరపత్రాలను, ఫ్లెక్సీలను గ్రామాలలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అక్రమాలకు, తక్కువ ధరకు కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాలలో సన్నరకం ధాన్యం, దొడ్డురకం ధాన్యం రాసులను వేరు వేరుగా నిల్వ చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జులకు కొనుగోలు ప్రక్రియపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, జిల్లా పౌరసరఫరాల అధికారి ఉమారాణి, డిఎం సురేఖ, డిఆర్డీఓ కౌసల్య దేవి, డిసిఓ నీరజ, డిఎఓ అనురాధ, జిల్లా తూనికల కొలతల అధికారి రియాజ్, రైస్ మిల్లర్లు, గుత్తేదారులు, సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభ వెలికితీయుటలో తల్లిదండ్రులవే ప్రధాన పాత్ర




**నరసింహుల పేట సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి) :** నర్సింహులపేట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల లో మొదటి నిర్మాణాత్మక మూల్యాంకనం లో అత్యంత ప్రతిభ కనబరిచిన మొదటి మరియు రెండవ స్థానం లో నిలిచిన విద్యార్థులకు పాఠశాల లో పని చేస్తున్న భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు కూన నరేందర్ స్వంతంగా బ్యాడ్జెస్ మరియు బహుమతులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కూన నరేందర్ ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారుఅలాగే ఈ రోజు నిర్వహించిన పేటెంట్స్, టీచర్స్ మీటింగ్ లో విద్యార్థు మరియు తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థుల సమస్యలను మరియు చదువు పట్ల విద్యార్థుల ప్రగతిని తెలియజేయడం జరిగింది. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటలు నిర్వహించి బహుమతుల ను అందజేయడం జరిగింది, భోజనం వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు సీఆర్పీ లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజాజ్యోతి కథనానికి స్పందన బాధిత రైతు కళ్ళలో ఆనందం బాష్పలు..



- తహసిల్దార్ వెంకటస్వామి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు క్షేత్ర సాయిలో సర్వే
- 25 గంటల భూమిని రికార్డుల్లో ఎక్కించి పట్టాలో నమోదు చేయించారు

పర్వతగిరి, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి) : సారూ.. మా భూమి పట్టా మా పేరు పై చేయించండి సారు భూమిని అక్రమార్కులకు కట్టబెట్టిన గతంలో విధులు నిర్వహించిన తహసిల్దార్ ,ఆరోపిస్తున్న భూ బాధితులు అని ప్రజా జ్యోతి దినపత్రికలో పూరితమైన కథనానికి స్పందించిన జిల్లా, మండల అధికారులు. నేను బ్రతికుండగానే నేను చనిపోయానని డెత్ సర్టిఫికెట్ ను వడ్లకొండ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులతో సాక్షి సంతకాలు తీసుకొని అప్పటి డిప్యూటీ తహసిల్దారుతో కుమ్మక్కై సర్టిఫికెట్లు సృష్టించి. 185/7/1 సర్వే నెంబర్ కు ఎకరం మీద 25 గుంటలను అప్పటి తహసీల్దార్ అజ్మీర కోమి, ధరణి ఆపరేటర్ సతీష్,భూ కబ్జాదారులైన ఎర్రం దూదయ్య తండ్రి మల్లయ్య వల్లందాస్ వెంకటేశ్వర్లు ఎర్రం రాజు మహమ్మద్ అప్సర్ పాష అనువార్తతో చేతులు కలిపి నాకు సంక్రమించిన వారసత్వ భూమిని అక్రమంగా ఎటువంటి రికార్డులు పరిశీలించకుండా ఆ సర్వే నెంబర్



ప్రజాజ్యోతి

సారూ.. మా భూమి పట్టా మా పేరుపై చేయించండి సారు..

పైన బ్యాంకులో లోన్ ఉందని తెలిసి కూడ ధరణి ఆపరేటర్ సహకారంతో , పై పేర్లు గల ఎర్రం దూదయ్య తండ్రి మల్లయ్య కు పట్టా చేసి నాకు అన్యాయం చేసిందని జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేశారు. కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన రైతుకి కొంత ఊరట లభించింది పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన ఎర్రం మల్లయ్య కు కొంత ఊరట లభించింది. తహసిల్దార్ వెంకటస్వామి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు క్షేత్ర సాయిలో సర్వే చేపట్టి బాధిత రైతుకు శనివారం 25 గంటల భూమిని రికార్డుల్లో ఎక్కించి పట్టాలో నమోదు చేయించారు. అట్టి పత్రాలను రైతు మల్లయ్య కు అందించారు. దీంతో మల్లయ్య అతని కుమారుడు సంతోషాన్ని వెలిబుచ్చారు. కొందరు చేసిన తప్పిదం వల్ల పట్టా మార్పిడి జరిగిందని దీంతో రైతు మల్లయ్య నష్టపోవద్దని త్వరితగతిన విచారణ చేపట్టి 25 గుంటల భూమిని రికార్డుల్లోకి ఎక్కించి రైతు మల్లయ్య పట్టాదారు పాసుబుక్కుల్లోకి ఎక్కించినట్లు తహసిల్దార్ వివరించారు. మిగతా భూమిని కూడా త్వరలోనే ఎక్కించి రైతుకు న్యాయం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# వృద్ధురాలి హత్య, నిందుతుడు రిమాండ్ కు తరలింపు.

-సర్కిల్ ఇన్స్పెక్టర్ గుజ్జేటి వేణు.



స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 21( ప్రజాజ్యోతి ) : డబ్బులు ఇవ్వడం లేదని కోపోద్రుక్తుడైన కొడుకు క్షణికావేశంలో కన్నతల్లిని కొట్టగా మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. స్థానిక సీఐ గుజ్జేటి వేణు తెలిపిన వివరాల ప్రకారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలంలోని నమిలిగొండ గ్రామానికి చెందిన సముద్రాల సతీష్ తండ్రి మల్లయ్య అను వ్యక్తి శుక్రవారం రాత్రి 1గంటల సమయంలో వాళ్ల అమ్మ లక్ష్మి వయస్సు 65 సంవత్సరాలు ని ఐరన్ పైప్ తో తలపై కొట్టగా ఆమెకు బలమైన గాయమై అక్కడికక్కడే చనిపోయింది. పోలీస్ వారి విచారణలో భాగంగా నిందుతుడికి తల్లి లక్ష్మి ఆర్థికంగా సపోర్ట్ చెయ్యలేదనే కోపంలో హత్య జరిగిందని తేలింది. పోలీసులు శనివారం నిందుతుడిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి విచారణ అనంతరం రిమాండ్ కి తరలించడం జరిగిందని సీఐ వేణు తెలిపారు.

# అదో ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ ముందు ఎవరెవరి వాటా ఎంత...







-వ్యాపార సముదాయాలకు అడ్డాగా ఎలా మారింది.

-వీటికి బీజం ఎలా పడింది.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి) : మహబూబాబాద్ జిల్లా స్థానిక బస్ డిపోకు అతి సమీపంలో గల గుముడూర్ లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, దానికి అనుకొని బాలికల ప్రాథమిక పాఠశాల ప్రక్కనే బాలికల హాస్టల్ ఉన్నాయి. కానీ ప్రాథమిక పాఠశాలకు అనుకొని అటు ఇటు డబ్బాలు వెలియడంతో పాఠశాల ఆనవాళ్ళు కనిపించడం లేదు అంటున్నారు సామాన్య ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు.అంతేకాక ప్రభుత్వ పాఠశాల గోడలపై విద్యార్థులకు సంబంధించినటువంటి ముఖ్యమైన వ్యక్తులు వారికి ఆదర్శప్రాయంగా ఉండే వారి గురించి తెలిసేలా ఏర్పాటు చేయాలని, కానీ ప్రాథమిక పాఠశాల గోడలపై ప్రైవేటు సంస్థలకు ప్రచారం చేసుకోవడానికి ఎవరు అనుమతి ఇచ్చారని అడుగుతున్నారు విద్యార్థుల తల్లిదండ్రులు. ఐతే ఇదంతా జిల్లా కలెక్టరేట్ లో విధులు నిర్వర్తిస్తున్న ఒక ముఖ్యమైన అధికారితో పాటు మున్సిపల్ శాఖలో పనిచేస్తున్న పలువురి సిబ్బంది కొంతమంది రాజకీయ నాయకులు సహకారంతో ఈ డబ్బాలను ఇక్కడ అనుమతించటం జరిగిందని అవి పెట్టుకోవడానికి కూడా కొంత మొత్తంలో నగదు చెల్లించారని తెలుస్తుంది.ఈ తతంగం అంతా గత కొన్ని నెలలుగా జరుగుతున్న వారికి నెలవారీ మామూళ్ళు అందకపోతే వారి విశ్వరూపం చూపుతారని అక్కడ డబ్బాలలో ఉన్నవారు నుండి తెలిసిన రహస్య సమాచారం.! మరి నెలవారీ మామూళ్ళు తీసుకొనే ఆ అధికారి ఎవరు...? వీరి ఆగడాలకు అంతే లేదా..? ఇలాంటి అవినీతి ఆరోపణలు ఉన్న అధికారులపై చర్యలు తీసుకుంటారా..? పాఠశాల చుట్టూ పిచ్చి మొక్కలు మొలుస్తూ ఉన్న పట్టించుకోకుండా మున్సిపల్ సిబ్బంది ఎందుకు వెనుకడుగు వేస్తున్నారు...? దీని వెనుక ఉన్న అసలు రహస్యం ఏమిటి? ప్రాథమిక పాఠశాల ఉన్న స్థలం పై ఎవరి కన్ను పడింది..చివరికి పసిపిల్లలకు సంబంధించిన ప్రభుత్వ పాఠశాలను కూడా వదలడం లేదా..? వీరిపై చర్యలు తీసుకోవడం జరిగే పనేనా..? ఒకవేళ ఇదంతా జరిగితే ఇక్కడ డబ్బాలు ఏర్పాటు చేసుకున్న వారి పరిస్థితి ఏమిటి.? ఈ చిరు వ్యాపారుల కష్టాలు ఇంకెన్నాళ్ళు, వీరందరికీ ఒక వ్యాపార సముదాయం ఏర్పాటు చేసి ఏ నాయకుల దందా లేకుండా చూడాలని ఆ చిరు వ్యాపారులు కోరుకుంటున్నారు.

## ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

వరంగల్ సిటీ, సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి): గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్ (జీటిఏ) వరంగల్ జిల్లా వారి ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ యాజమాన్యంలో పనిచేస్తు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన వారికి, లెఫ్ట్ ఓవర్ వేకెన్సీలో ప్రమోషన్ పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయులను శనివారం



ఘనంగా సన్మానించారు. నగరంలోని శంభునిపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమం జీటిఏ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్ అధ్యక్షతన జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతలకు సన్మానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జీటీఏ రాష్ట్ర అధ్యక్షులు కాసం ప్రభాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గం రవి, అసోసియేట్ అధ్యక్షుడు బిల్లా కోటేశ్వర రావు, వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి పబ్బోజు వీరాచారి మరియు మండల బాధ్యులు, సభ్యులు పాల్గొనడం జరిగింది.

## గంగారం మండలంలో బంద్ ప్రశాంతం

గంగారం సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి) : కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూరు మండలంలో ఆదివాసి మహిళ నీలాబాయ్ పై చేసిన లైంగిక అఘాయిత్యాన్ని ఖండిస్తూ బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నిందితుని కఠినంగా శిక్షించాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర బంద్ పిలుపులో భాగంగా గంగారం మండల కేంద్రంలోని శనివారం పలు కిరాణా షాపులు పెట్రోల్ బంకులు వైన్ షాపులు స్వచ్ఛందంగా బందు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ ఉపాధ్యక్షులు బుర్కా యాదగిరి గంగారం మండల తుడుందెబ్బ అధ్యక్షుడు సువర్ణపాక వెంకటరత్నం వెనక వెంకన్న మండల ప్రధాన కార్యదర్శి సొంత శ్రీనివాస్ మండల సంస్కృతి కార్యదర్శి దనసరి సునీల్ మండల ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## అతిథి అధ్యాపకుల నియామకం

**కేసముద్రం ,సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):**

మండలంలోని కల్వల ఆదర్శ పాఠశాల యందు తొమ్మిదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం వరకు తెలుగు బోధించుటకు అనుభవం అర్హత కలిగిన అభ్యర్థుల నుండి అప్లికేషన్ స్వీకరించడం జరుగుతుందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పి. నరేష్ అన్నారు. శనివారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ అభ్యర్థులు ఎంఏ తెలుగు ఉత్తీర్ణులై టీపీటీ లేదా బీఈడీలో తెలుగు మెథడాలజీ సర్టిఫికెట్స్ కలియున్నవారు అర్హులని ప్రతినెల 100 పిరియడ్స్ వరకు మాత్రమే గౌరవ వేతనం ఉంటుందని ఒక పిరియడ్ కి రూ.182 చొప్పున నెలకు రూ.18,200 చెల్లించ బడునని వీటి నియామకం తాత్కాలికమైనదని పేర్కొన్నారు. అర్హత ఆసక్తి గలవారు ఈనెల 23వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు మోడల్ స్కూల్ కల్వల యందు తగిన ధ్రువీకరణ పత్రలతో ఇంటర్వ్యూ మరియు డెమో క్లాసు కి హాజరు కాగలరని తెలిపారు.

## విద్యుత్ సమస్యలను పై పరిష్కార వేదిక.

**రాయపర్తి మండలం సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి :**

వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ లో శనివారం నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా వినియోగదారుల నుండి విద్యుత్ పరంగా గ్రామాలలో వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలు వివరించారు. అనంతరం ఏ.ఈ. ఈ.(ఎలక్ట్రిసిటీ) మాట్లాడుతూ సత్వర పరిష్కారం కోసం కృషి చేస్తామని ఇక ముందు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ ప్రచారం చేస్తామని ఆయన తెలిపారు.

## దాతృత్వం చాటిన చిలువేరు సమ్మి గౌడ్

**-దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందజేత**

**-సగురం లక్ష్మి పార్థివదేహానికి నివాళులర్పించిన సమ్మయ్య గౌడ్**



**కేసముద్రం, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి ):**

కేసముద్రం స్టేషన్ కిష్టాపురం కి చెందిన సగురం భాస్కర్,సగురం యాకయ్య ల తల్లి సగురం లక్ష్మి శనివారం అనారోగ్యంతో మృతి చెందారు.ఈ నేపథ్యంలో దహన సంస్కారాలకు ఆ నిరుపేద కుటుంబం ఇబ్బంది పడుతున్నారని స్థానికులు సమ్మయ్య గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన చిలువేరు సమ్మయ్య గౌడ్ బాధితుడి ఇంటికి చేరుకొని లక్ష్మి పార్థివ దేహానికి సందర్శించి నివాళు లర్పించారు. బాధితురాలి కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పారు. మృతురాలి కుటుంబానికి అన్ని వేళల అండగా ఉంటానని దహన సంస్కారాలకు మూడు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలు ఏ కష్టంలో ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తన వంతు సాయంగా సహాయం చేస్తానని తెలిపారు. నిరుపేద కుటుంబాల పట్ల చిలువేరు సమ్మయ్య గౌడ్ చూపుతున్న దాతృత్వానికి కిష్టాపురం వాసులు, యువత సమ్మిగౌడ్ ను ఈ సందర్భంగా అభినందించారు.ఈ పరామర్శలో వారి వెంట జల్లంపల్లి శ్రీను, లింగాడపు యాకన్న, కొంగరి శ్రీను,జల్లంపల్లి శ్రీను,కొంగరి రమేష్, బీర్రు యుగేందర్, తాళ్లూరి కుటుంబ,తేళ్ళ ఆనంద్,కొంగరి అనిల్, జల్లంపల్లి బిక్షపతి, జల్లంపల్లి సాయిబాబా, కొంగరి అర్జున్, జల్లంపల్లి శ్రీకాంత్, సుధాకర్,మనోజ్, మైదం బిక్షపతి, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ భూములు, చెరువుల పరిరక్షణ కోసం ప్రత్యేక బృందాలు





**-పి.సి.పిఎన్డిటి యాక్ట్ ను పక్కగా అమలు చేయాలి**

**-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్21(ప్రజాజ్యోతి) :**

శనివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, సంబంధిత అధికారులతో కలిసి ప్రభుత్వ భూములు, చెరువుల పరిరక్షణ, పి.సి.పిఎన్డిటి యాక్ట్ పై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ భూములు, చెరువుల పరిరక్షణ కోసం పక్కా ప్రణాళిక ప్రకారం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలను గుర్తించాలని సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, పంచాయతీరాజ్, సర్వేయర్స్ తదితర సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు.ప్రభుత్వ భూములు, చెరువులు కబ్జాలు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకోసం మండల, డివిజనల్ స్థాయిలో బృందాలు ఏర్పడి ప్రతి (15) రోజులకు ఒకసారి సమీక్ష సమావేశం నిర్వహించాలన్నారు. అక్రమ నిర్మాణాలు, అక్రమ కబ్జాలను కట్టడి చేయాలన్నారు.పి.సి.పిఎన్డిటి యాక్ట్ ను పక్కగా అమలు చేయుటకు సంబంధిత వైద్య సిబ్బంది క్రమం తప్పకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,ప్రైవేటు ఆసుపత్రుల లో సర్వే నిర్వహించాలని, లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని, పక్కాగా రిజిస్ట్రేషన్ అయిన ఆస్పత్రులు మాత్రమే కార్యకలాపాలు నిర్వహించాలని, నిత్యం పోలీస్, రెవెన్యూ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రైవేటు నర్సింగ్ హోములు, స్కానింగ్ సెంటర్స్ పై గట్టి నిఘా పెట్టాలన్నారు. అక్రమ అబార్షన్లు గుర్తించి వారికి అవగాహన కల్పించాలన్నారు. ఈ విషయమై కళాజాత బృందాలతో ప్రచారం నిర్వహించి ప్రజల్లో చైతన్యం



కల్పించాలన్నారు, ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, మాట్లాడుతూ ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు కబ్జాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజల ఆరోగ్య పరిస్థితుల ను పి.ఎం.పి ఆర్.ఎం.పి వైద్యుల ద్వారా వివరాలు సేకరించాలన్నారు,లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ భూములు చెరువుల పరిరక్షణ కోసం ప్రత్యేక బృందాలు వెంటనే చర్యలు ప్రారంభించాలని, అక్రమ నిర్మాణాలు, భూకబ్జాలు కాకుండా ముందస్తు గట్టి నిఘా ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో మహబూబాబాద్, తొర్రూర్, ఆర్డీవోలు అలివేలు, నరసింహారావు, ఈ ఈ ఇరిగేషన్, సమ్మిరెడ్డి, డిపిఓ హరిప్రసాద్, ఎలక్ట్రిసిటీ ఎస్ఈ నరేష్, ఏడి ల్యాండ్ సర్వే నరసింహమూర్తి, రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టులు సభ్యత్వం నమోదుచేసుకోవాలి.

**భూపాల్ పల్లి టౌన్, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 21 :**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు టి.యు.డబ్ల్యూ.జే (ఐజేయు) సభ్యత్వాన్ని తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్, కార్యదర్శి సామంతుల శ్యామ్ తెలిపారు .జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో సోమవారం ఉదయం 10 గంటల నుండి అందుబాటులో ఉన్న జర్నలిస్టులు సభ్యత్వం నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు. అన్ని మండలాల్లో కూడా మండలానికి ఒక ఇన్ చార్జి ని నియమించి సభ్యత్వ కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు.జర్నలిస్టులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఇళ్ల స్థలాలను ఇప్పించడం కోసం టి.యు.డబ్ల్యూ.జే (ఐ జే యు) రాష్ట్ర అధ్యక్షులు విరహత్అలీ,కార్యదర్శి రామ్ నారాయణ లు ఎంతో కృషి చేసి తెలంగాణ మీడియా అకాడమీ చేర్మెన్ కే .శ్రీనివాసరెడ్డి గారి ద్వారా జర్నలిస్ట్ లకు అతి త్వరలో హైదరాబాదులో జరిగే జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం ద్వారా తీపి వార్తని అందించబోతున్నారని తెలిపారు.అంతేకాకుండా జర్నలిస్టులకు అక్రిడేషన్ తోపాటు పని చేసే హెల్త్ కార్డులను ఇవ్వబోతున్నారని తెలిపారు.దిగజారిన మీడియా విలువలను కాపాడటం కోసం ఒక ప్రణాళికను సిద్ధం చేసి ,జర్నలిజానికి పూర్వ వైభవం తీసుకురావడం కోసం టి.యు.డబ్ల్యూ.జే (ఐజేయు) రాష్ట్ర కార్యవర్గంతో పాటు మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి గారు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.కావున అతి త్వరలో హైదరాబాదులో జరిగే జర్నలిస్ట్ ఆత్మీయ సమ్మేళనానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి ఎక్కువ సంఖ్యలో




జర్నలిస్టులు హాజరుకావాలని, నిరంతరం జర్నలిస్టుల సమస్యల కోసం పోరాడుతూ జర్నలిజానికి పూర్వ వైభవం తీసుకురాబోతున్న టీయూడబ్ల్యూజే(ఐజేయు)లో జిల్లాలో పనిచేస్తున్న ఎక్కువ మంది జర్నలిస్టులు సభ్యత్వం తీసుకోని యూనియన్ అభివృద్ధి కి సహకరించాలని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు క్యాతం సతీష్ కుమార్ సామంతుల శ్యామ్ లు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కుమార్ యాదవ్, రాష్ట్ర హెల్త్ కమిటీ మెంబర్ సామల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ విజయ్, టెమ్జూ అధ్యక్షులు సాంబయ్య, చిన్న పత్రికల సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.